# ప్రేమరాహిత్యం



ఆ వేళ పొద్దుటే కాఫీ తాగుతూ పేపరు చదువుతూంటే అందులో ఒక వార్త నా చూపును పట్టేసింది.

చిన్న అయిటమే! పూర్తిగా చదివాక ఒకింత ఆశ్చర్యం వేసింది. వెంటనే వంటింట్లో ఏదో పనిలో ఉన్న మా ఆవిడ్ని పిలిచి చూపించి చదవమన్నా.

చదివి మొదట అవాక్కయింది.

తేరుకున్న తరువాత గట్టిగా "ఛీ ఛీ" అంది.

ఆ వెంటనే "ఏం పోయే కాలం!... ఈ టీవీ లొచ్చాక పిల్లలు మరీ అన్యాయంగా తయారవుతున్నారు" అంటూ పేపరు నా ముందుకే నెట్టేసి వంటింట్లోకి వెళ్ళిపోయింది.

సంగతిని చాలా తేలికగా తేల్చేసినా మా ఆవిడ రీజనింగులో అంతగా న్యాయం ఉన్నట్లుగా తోచలేదు నాకు. సంఘంలో జరిగే మనకు నచ్చని ప్రతి పనికీ టీవీని నిందించడం. బాధ్యత వహించమనడం ఎంత వరకూ సబబు అనేది నా పాయింటు.

నాలుగు రోజులు గడిచాయి.

అప్పటికా వార్త తాలుకు విషయం నా స్మృతిపథంలోంచి తొలగిపోయింది.

ఆ రోజు రాత్రి పొరుగూర్లో ఉన్న నా స్నేహితుని దగ్గర్నుంచి ఫోనొచ్చింది.

కుశల ప్రశ్నలయ్యాక ఏంటి విశేషాలన్నా.

"ఒక కథ రాసా గురూ!" అన్నాడు.

వెంటనే ఏం మాట్లాడాలో తెలీక నేనింకా తటపటాయింపు స్థితిలో ఉండగానే "మీ ఊళ్ళో జరిగిన సంఘటనే... కథగా రాసా... ఎట్లా పంపించనూ?" అన్నాడు.

ఎందుకయినా మంచిదని జిరాక్స్ తీసి పోస్ట్‌లో వెయ్యమన్నా.

మూడోనాటి సాయంత్రానికి కథ కొరియర్లో వచ్చి నా చేతిలో వాలింది.

రాత్రి భోజనం ముగించుకుని కూర్చొని చదవడం మొదలెట్టా.

*　　*　　*

"మధూ! ఏమాలోచించావ్?"... అప్పటికీ ప్రశ్న చాలాసార్లే అడిగాడు నారాయణ్రావ్. అతడి భార్య మాధవి ఏం సమాధానం చెప్పాలో తెలీక సతమతమౌతోంది.

"నిన్నే"... అడిగాడు మళ్ళీ.

"ఊ"... అని మాత్రమే అప్పటికి సమాధానం చెప్పగలిగింది ఆమె.

"అది కాదురా... ఇప్పట్నించే పిల్లలు పుట్టుకొస్తే మనం ఇంకేం ఎంజాయ్ చేయగలం జీవితాన్ని చెప్పు? అసలు మనకి వయసేమంత ముంచుకుపోయిందని? ఈసారికి ఎబార్షన్ చేయించుకో. వచ్చేసారి చక్కగా ప్లాన్ చేస్కొని కందాం పిల్లల్ని"... అంటూ ఆమె గడ్డాన్ని చేతుల్లోకి తీసుకొని కొద్దిగా పైకెత్తుతూ ఆమె చూపు తన మీద పడేటప్పుడు ఆగి..."ఏం"... అన్నాడు మళ్ళీ.

అలా అన్నాడని నారాయణ్రావుకి పిల్లలంటే ఇష్టం లేదనుకుంటే పొరపాటే. అతను ప్రతి విషయాన్నీ ఎంతో ప్లాన్‌తో చేసుకుపోతూంటాడు. తల్లిదండ్రులు ఎన్ని సంబంధాలు చూసినా కాదని ఉద్యోగం చేస్తున్న పిల్లనే ఏరికోరి చేసుకొన్నాడు ఆర్థికంగా వెసులుబాటుగా ఉంటుందని.

ఉద్యోగంలో చేరిన మొదటి రోజునుంచీ అతడిది ఒకటే ఆలోచన. వీలైనంత పొదుపు చేయాలి. సాధ్యమయినంత ఎక్కువ డబ్బు కూడబెట్టాలి. తన చిన్నతనంలో తానను భవించిన ఏ రకమైన ఆర్థిక ఇబ్బందులూ తన పిల్లలకి కలగకూడదు... ఇలాంటి ఆలోచనల్తోనే పట్టుబట్టి ఉద్యోగస్తురాల్ని చేసుకొన్నాడు.

ప్రస్తుతం అతని భయమల్లా ఇప్పుడే పిల్లలు పుడితే ఖర్చులు పెరుగుతాయని ముందు ముందు అనుభవించగలిగిన జీవితాన్ని ఎంతో కొంత నష్టపోతామేమోనని. అదే ఇంకాస్త ఎక్కువ సంపాదించిన తర్వాతయితే బాగుండునను కొంటున్నాడు.

తానాశించిన సమాధానం మాధవి నుంచి వస్తుందని ఎదురుచూస్తున్న నారాయణ్రావ్ ఆమె ఉలుకూపలుకూ లేకుండా ఉండడం చూసి కొద్దిగా అసహనానికి గురయ్యాడు. అయినా దాన్ని అణచుకుంటూ "ఇలా చూడు... నాకు మాత్రం పిల్లలంటే ఇష్టం లేదంటావా? ఊరికే ఇంకొద్ది రోజులు వాయిదా వేద్దామంటు

**చివుకుల**

న్నాను" అన్నాడు.

ఏమంటుంది? పెళ్ళయిన మూడేళ్ళకి ఇప్పటికి కడుపున ఒక కాయ కాస్తే దాన్ని కాస్తా తుంచమని అడిగితే ఏం సమాధానం చెబుతుంది? మాధవికి భర్త అంటే గౌరవం. అతగాడు ఆమెనెప్పుడూ బాధ పెట్టింది లేదు. డబ్బుల దగ్గర మాత్రం మరీ ఆలోచించి ఖర్చు చేసే రకం కావటంతో కొన్నిసార్లు ఆమెకు విసుగొచ్చేది గానీ మళ్ళీ సర్దుకుపోయేది.

* * *

"సుజా! ఒసేయ్ మొద్దూ... ఎంతసేపు నిద్ర పోవడం? అవతల స్కూలుకి టైం అవుతోంది! త్వరగా తెమిలేదుందా? లేదా?"

తల్లి గర్జన విని బద్ధకంగానే కళ్ళు తెరిచింది సుజాత. అయినా పక్క మీద నుంచి లేవకుండానే మళ్ళీ కళ్ళు మూసుకొంది నిద్ర నటిస్తూ...

ఈ తంతు ఆ ఇంట్లో మామూలే. స్కూలు ఉన్నన్నాళ్ళూ ఆ తల్లి అలా అరుస్తూ ఉండడం, ఆ కూతురు అయిష్టంగానే లేచి తయారయి స్కూలుకు పోవడం ప్రతిరోజూ పొద్దున జరిగేదే...

"అమ్మా... ఈ రోజు ఎక్స్‌కర్షన్ వెళ్ళడానికి డబ్బులు కట్టాలి. గుర్తుందా?" అనడిగింది తల్లిని మంచం మీద నుంచి లేవకుండానే. సుజాత ఎనిమిదో తరగతి చదువుతోంది. తండ్రి నారాయణ్రావ్ ప్రతీదీ ఆలోచించి ఖర్చు పెట్టే రకం. ఒక పట్టాన పైసా తీయడు.

మాధవికి గుర్తొచ్చింది. సుజాత క్రితం రోజే స్కూల్లో డబ్బు కట్టాల్సిన విషయం చెప్పింది.

వంటింట్లో పని ముగించుకొని పిల్లకి క్యారియర్ సర్ది ఒక కప్పుతో కాఫీ తీసుకొని భర్త గదిలోకి వెళ్ళింది మాధవి.

"ఏమండీ!" పిలిచింది భర్తని.

"ఊ! ఏంటి?" అన్నాడు పేపర్లోంచి తలెత్తకుండానే నారాయణ్రావ్.

అమ్మాయి స్కూల్లో అంతా పిక్నిక్‌కెళ్తున్నార్ట. అది కూడా వెళ్తానని ముచ్చటపడుతోంది. పంపిద్దామండీ!" అంది.

చదువుతున్న పేపర్లోంచి విసురుగా ఆమె మొఖంలోకి చూస్తూ "ఆ... పంపిద్దామండీ... డబ్బెక్కడ్నుంచి తెద్దామండీ...?" అంటూ ప్రశ్నించాడు వెటకారంగా భార్య అడిగిన తీరుని అనుకరిస్తూ.


"అదేంటి... మనకేం తక్కువ?" అంది మాధవి. తన జీతం కూడా లెక్కపెట్టి మరీ తీసుకుంటాడు నెల నెలా మరి.

"అన్నీ తక్కువే. ఆ గుర్నాథంగాడు చూడు. నల్లకుంటలో ఫ్లాట్ కొన్నాడు. పన్నెండు లక్షలు పెట్టి. తీరా చూస్తే లింగులిటుకుమంటూ ఒక్కడిదే సంపాదన. మనం ఇద్దరం ఉద్యోగం చేస్తున్నా ఇప్పటిదాకా ఐదు లక్షలు కూడా దాటలేదు సేవింగ్స్" అంటూ ఆగి భార్య చేతిలోంచి కాఫీ కప్పు అందుకొని ఒక గుక్క తాగాడు.

"అందుకే ఆ రోజే చెప్పాను. విన్నావా? అప్పుడే పిల్లలొద్దంటే వినిపించుకొన్నావా?..." అసహనంతో మాట రాక పళ్ళు బిగబట్టి కోపంగా చూస్తూ అన్నాడు.

ఎందుకు వినలేదు? విన్నది. ఆ రోజు ఇంకా ఆమెకు బాగా గుర్తు. భర్త మొండితనం తెలుసున్నది గనుక గొర్రెలా తలాడిస్తూ అతడి

మనుషుల వేలిముద్రల వలె నాలుక ముద్రలు కూడా వేరుగా ఉంటాయి.




వెనకే హాస్పిటల్‌కెళ్ళింది. అప్పటికే ఐదోనెల నిండినందువల్ల డాక్టర్లు అబార్షన్ చేస్తే తల్లికి ప్రమాదం అని చెప్తే చేసేదేమీ లేక ఊరుకొన్నాడు నారాయణ్రావ్. అప్పుడప్పుడూ ఆమెకు అనిపిస్తూండేది 'తనకి ప్రమాదమన్నారని ఊరుకొన్నాడా? లేక ప్రమాదం ముంచుకొచ్చి తన ఆరోగ్యానికి ముప్పు వస్తే ఖర్చు ఎక్కువవుతుందని ఊరుకొన్నాడా?' అని.

అలా వద్దనుకొంటున్నా పుట్టుకొచ్చింది సుజాత. కూతుర్ని చూసి చాలానే సంతోషించాడు నారాయణ్రావ్ సైతం. కానీ డబ్బు దగ్గర కొచ్చేసరికి షరా మామూలే.

ఒక అచ్చటా లేదు, ముచ్చటా లేదు. పిల్లకి ఏ రకమైనా ముచ్చట్లూ తమ తాహతుకు తగ్గట్టు జరపలేదు. ఊర్నించి వచ్చిన మాధవి అత్త మామలు కూడా పట్టుమని పదిరోజులుండరు. అలా అని వాళ్ళనేమీ అనడు. వాళ్ళే ఉండరు అంతే.

మాధవి చాలాసార్లు అనుకొంటుంది... ఇద్దరూ ఉద్యోగాలకి పోవడం మూలాన పిల్లని చూసుకోవడానికి అత్తయ్యా మామయ్యా ఇక్కడుంటే బాగుంటుందని. ఆ కేర్ సెంటర్‌లో యాంత్రికంగా పనిచేసే ఆయాల మధ్య పిల్ల పెరగవలసి రావడం ఆమెకు సుతరామూ ఇష్టం లేదు. పెద్దవాళ్ళనడిగితే ఉన్న ఊరు వదిలిరాలేమంటారు. అమ్మాయినే అక్కడకు పంపితే అక్కడి స్కూల్‌లో వేసి చదివించుతామన్నారు. ఉన్న ఒక్కదాన్నీ వదిలి తనుండగలదా?

అలా కొద్ది సంవత్సరాలు దొర్లిపోయాయి. సుజాత ఐదవ తరగతిలో కొచ్చినప్పట్నించీ ఇంట్లో ఒక్కర్తే ఉండేది. పక్కింటి పిన్నిగారు పై ఎత్తున చూసుకొంటుంది. పొద్దునే టేబుల్ మీద సర్దిపెట్టి ఉంచినవేవో తినడం, టివి చూడడం, ఒక్కతే ఏవో ఆడుకోవడం, హోమ్ వర్క్ చేసుకోవడం సాయంత్రం తల్లి ఆఫీస్ నుంచి తిరిగి వచ్చేదాకా ఒంటరే.

"అమ్మా! నా యూనిఫాం నెక్‌టై కన్పించడం లేదు. చూశావా?" అని సుజాత పెట్టిన కేకతో భర్త కూర్చొన్న గదిలోంచి ఒక గెంతులో బయటకు వచ్చి కూతుర్ని స్కూల్‌కి పంపే పనిలో మునిగిపోయింది మాధవి.

డబ్బు ఖర్చు పెట్టనంత మాత్రాన పిల్లలు పెరిగి పెద్దవకుండా పోరు. అయితే వాళ్ళకి అందవలసిన ఆప్యాయత, పొందదలచిన భద్రత కరువయితే ఆ పెంపకం తీరు ఉండవలసినట్లుండదు.

చిన్నప్పట్నుంచీ ఆ పసి హృదయం తల్లిదండ్రుల ఆప్యాయతానురాగాలు సవ్యంగా రుచి చూచింది లేదు. మాధవికి ఎంతగా ప్రేమ పొంగిపొర్లినా వారంలో ఒక్కరోజు మాత్రం కూతురుతో గడపగలిగేది.

తండ్రి ఆ కూతురు భవిష్యత్ కోసం డబ్బు జాగ్రత్త చేయాలనే యోచనేగాని, వర్తమానంలో తనకి కావల్సినవి అందించాలన్న ఆలోచన లేనివాడాయె.

సుజాత స్వతహాగా తెలివితేటలు ఉన్న పిల్ల, చురుకైనది. తను మూడోతరగతి చదువుతూండగా క్లాస్ పరీక్షల్లో ఫస్ట్ వచ్చింది. ప్రోగ్రెస్ కార్డ్ తీసుకోవడానికి వెళ్ళిన తలిదండ్రులకు వాళ్ళ క్లాస్ టీచర్ స్వయంగా చెప్పిందీ విషయం. దానికి సంతోషించి పిల్లని అభినందించాలా? అయితే నారాయణ్రావ్ మాత్రం "వెధవ క్లాస్ టెస్ట్‌లో కాదు. యాన్యువల్ ఎగ్జామ్స్‌లో ఫస్ట్ రావాలి తెల్సిందా? వాళ్ళ కిరణ్ చూడు. ఎప్పుడూ క్లాస్ ఫస్టే! అలా ఉండాలి! మా బంగారు తల్లి" అన్నాడు చివరి మాటలు మాత్రం కొంచెం ముద్దుగా.

ఆ చిన్ని హృదయానికి ఆ మాటలెలా అర్ధమవుతాయి? క్లాస్‌లో టీచర్ తనకి ఫస్ట్ వచ్చినందుకు మిగతా పిల్లలందరి చేతా అభినందనాపూర్వకంగా చప్పట్లు కొట్టించింది. అప్పుడప్పుడే ఆలోచనలు రూపు దిద్దుకొంటున్న ఆ వయసులో తను తలిదండ్రుల నుంచి తెలియకుండానే అంతకంటే ఎక్కువ ఆశించిన సుజాతకు తండ్రి అభినందన అందిన తీరు తెలీని అపరాధ భావానికి గురి చేసింది.


మరోమారు... స్కూల్‌లో ఆటలపోటీల్లో చాలానే బహుమతులు గెలుచుకుంది. అయితే ఇంట్లో రియాక్షన్ మాత్రం ఎంత సాదాసీదాగా ఉండాలో అంత సాదాసీదాగా ఉండేది. "ఆటలు కాదు చదువు ముఖ్యం" అంటారు. చదువులో బాగా వస్తే "ఇప్పుడు కాదు యాన్యువల్ ఎగ్జామ్స్‌లో" అంటారు.

అలాంటి పరిస్థితుల్లో పెరుగుతున్న ఆ పిల్ల ఇదీ అని తెలియని అసంతృప్తికిలోనై, అవ్యక్తమైన ప్రేమ రాహిత్యానికి గురై... భావాల్ని ప్రకటించలేని వయసులో ఆలంబన కోసం అల్లాడుతున్న లేత పూలతీగెలా ఉంది.

పిల్లలు తల్లిదండ్రుల మెచ్చుకోలు మాటలకు ముఖం వాచిపోయి ఉంటే ఏం జరుగుతుంది...? రోజులు గడుస్తున్న కొద్దీ సుజాత అలా ముభావంగా, మూడీగా ఉంటూ ఎనిమిదవ తరగతిలోకొచ్చింది.

పదమూడు సంవత్సరాల వయసులో వ్యక్తురాలయ్యే సమయానికి ఇటు బాల్యం, అటు యవ్వనమూ కాని మధ్య అవస్థలో ఉన్నదా పిల్ల...

మధ్యాహ్నాలు ఇంట్లో టీవీ చూస్తూ బోరు కొడ్తోందని బాల్కనీలో కొచ్చి నిలబడి బయటకు చూస్తూంటే... కింద తన ఈడు వాళ్ళే పిల్లలు ఆడుకొంటూ కన్పిస్తారు. తనూ వాళ్ళతో ఆడుకోవడానికి తండ్రి ఒప్పుకోడు - మగ పిల్లలతో




ఆటలేమిటని?

పోనీ తన ఫ్లాట్స్‌లో చిన్న పిల్లలతో సరదాగా గెంతులేద్దామంటే తల్లి చిరాకుపడుతుంది. "పెద్దదానివవుతున్నావ్! ఇంకా చిన్న పిల్లలతో పాటు ఆ గెంతులేంటే? ఎవరన్నా చూస్తే నవ్వుతారు" అంటుంది. తానింతకీ చిన్నదా? పెద్దదా అని తనకే సందేహం.

అలాంటి పరిస్థితిలో అనుకోకుండానే ఆమె ఆలోచనలు శంకరం మీదకు వెళ్తాయి. శంకరం ఆటో డ్రైవరు. సుజాత మూడో క్లాస్‌నించి ఇవాల్టి వరకూ శంకరం నడిపే ఆటోలోనే స్కూల్‌కెళ్తుంది, వస్తుంది.

శంకరం తల్లి లక్ష్మి వీళ్ళింట్లో పనిమనిషి. ఎంతో నమ్మకంగా ఒళ్ళు దాచుకోకుండా పని చేస్తుందని మాధవి ఆమెను వదలదు. లక్ష్మి కూడా ఆ ఇంట్లో బాగా అలవాటు పడింది. శంకరాన్ని ఇంటర్మీడియట్ వరకూ చదివించి, ఆ పైన చదివించలేక ఆటో నడుపుకుంటానంటే అడ్డు చెప్పలేక తను పనిచేస్తున్న వాళ్ళిళ్ళలో పిల్లలనే, వాళ్ళ తలిదండ్రులను బ్రతిమాలి, వాడుక కుదిర్చింది. తెలిసిన వాళ్ళవడం, లక్ష్మి మంచితనం అన్నిటికీ మించి ఆ వీధి చివర్లోనే వీళ్ళ ఇల్లు ఉండడంతో అందరూ సంతోషంగానే ఒప్పుకొన్నారు. స్కూల్ టైమ్‌కి ఠంచనుగా వచ్చి పిల్లల్ని తీసుకెళ్తాడు. స్కూల్ వదిలే సమయానికి సరిగ్గా పావుగంట ముందే స్కూలు దగ్గరుంటాడు. మిగతా టైమ్‌లో ఊళ్ళో బాడుగలు తిప్పుతుంటాడు శంకరం.

సగంలో చదువు ఆగిపోయినందునేమో శంకరానికి చదువుకునే వాళ్ళంటే అభిమానం. వాళ్ళెంతో అదృష్టవంతులని అతని నమ్మకం.

శంకరం ఒక్కడే తనని మెచ్చుకొంటాడు. ఒకసారి బాగా గుర్తు... స్కూల్ ఆటలపోటీల్లో గెలిస్తే వచ్చిన కప్పులు పట్టుకొని ఆటో దగ్గరకు వస్తూంటే దూరాన్నుంచి చూసిన శంకరం గబా గబా దగ్గరకు వచ్చి "అరెరే... అమ్మాయిగారికి

మొయ్యలేనన్ని ప్రైజులు వచ్చినట్లున్నాయే!" అంటూ తన చేతుల్లోంచి వాటిని అందుకొని సాయం చేశాడు. "కంగ్రాట్స్! అమ్మాయ్ ఇవన్నీ నీకే!?" అంటూ.

ఇంకోరోజు... తన ఎగ్జామ్స్. స్కూల్ దగ్గర దిగిన తరువాత అందరు పిల్లలూ బిలబిల మంటూ లోపలికెళ్ళిపోయారు. తాను కూడా బ్యాగు తీసుకొని పోబోతూ ఉంటే శంకరం "ఆల్ ది బెస్ట్! పరీక్షలు బాగా రాయాలి. తెల్సిందా? నువ్వు బాగా రాస్తావులే నాకు తెలుసు" అంటూ సాగనంపాడు.

ఇవన్నీ చేస్తున్నప్పుడు శంకరంకి కేవలం చదువుకుంటున్న అదృష్టవంతుల్ని దగ్గరగా చూస్తున్న తాలూకు ఆనందం తప్ప వేరేది లేదు. సుజాతకైతే శంకరం ఒక్కడే ప్రపంచంలో తనని గుర్తించినంత ఫీలింగ్.

మెల్లగా స్కూలు తాలూకు విషయాలు, ఫ్రెండ్స్ గురించిన విషయాలూ శంకరంతో చెప్పడం, అతను "గుడ్!" "అచ్చా!" వంటి మాటలంటూంటే వాటినే ఎంతో గొప్పగా రిసీవ్ చేసుకోవడం చేస్తోంది సుజాత. ఆటోలో ఎక్కే పిల్లల్లో చివరగా దిగేది సుజాతే. అందరూ దిగిపోయాక సుజాత వాళ్ళిల్లు వస్తుంది. కనీసం పదినిమిషాలు రోజూ ఆటోలో వాళ్ళిద్దరే ఉంటారు. ఆ సమయంలోనే ఈ పిల్ల చెప్పడం, అతను ఊకొట్టడం, మెచ్చుకోవడం వగైరాలన్నీ.

ఏదో తెలియని అనుబంధం వాళ్ళిద్దరి మధ్యా రూపుదిద్దుకుంటోంది. సుజాత తన మనసులో ఆలోచనలు ఎవరికైనా చెప్పాల్సొస్తే చటుక్కున శంకరమే గుర్తొచ్చేది. ఆమెకి అతనెంతో ఆప్తుడిలా, స్నేహితుడిలా కనిపిస్తున్నాడు.

ఆ పిల్ల ఎంతటి ప్రేమరాహిత్యంలో ఉందంటే... శంకరం చూపే కాస్త ఆప్యాయతే, కొంచెం పలకరింపే ఆమెలో కొండంత అండ దొరికిన ఫీలింగ్ ఏర్పడేటట్టు చేస్తోంది.

ఒకనాడు మధ్యాహ్నం... స్కూలు వదిలాక... అందరు పిల్లలూ దిగినాక ఎప్పటిలాగే... వారిద్దరే ఆటోలో ఉండగా... అనుకోకుండా శంకరం కళ్ళలో నలక పడడంతో ఆటోని రోడ్డు వారగా ఆపి కళ్ళునులుముకుంటున్నాడు.

"ఏమైంది?" అని అడిగింది సుజాత. "కంట్లో ఏదో పడింది" అన్నాడు శంకరం కళ్ళు ఇంకా నులుముకుంటూనే. "ఏదీ... నన్ను చూడనీ!" అంటూ తన సీట్లోనే బాగా ముందుకు జరిగింది. అతను కూడా తన సీట్లోనే ఉండి వెనుకకు తిరిగాడు. సుజాత తన రెండు చేతుల్తో అతని రెండు బుగ్గలూ గట్టిగా పట్టుకొని, తన చూపుడు వేలుతో అతని కనురెప్పని పైకెత్తి వెడల్పు చేస్తూ నలకపోవడం కోసం నోటితో అతని కంట్లో గట్టిగా ఊదుతోంది. అలా కొద్ది సేపు గడిచింది...

ఓ యువకుడు డాక్టర్ దగ్గరికి వచ్చాడు. మొహంలో ఆందోళన కన్పిస్తోంది.

చెప్పండి... ఏమిటి ప్రోబ్లమ్?

'డాక్టర్ గారూ మీరే నాకు హెల్ప్ చేయాలి - రోజూ అందమైన అమ్మాయిలు నా కలలోకి వచ్చి నన్ను పట్టుకొంటూంటే నేను వాళ్లని నా చేతులతో తోసేస్తున్నాను...'

ఇంతకూ నన్ను ఏమి చేయమంటావయ్యా... విసుగ్గా అన్నాడు డాక్టర్.

కొంతకాలం నా చేతులు పని చేయకుండా ఏదైనా ఇంజక్షన్ ఇస్తారేమోనని... నసిగాడా యువకుడు.

అటు తర్వాత వాళ్ళిద్దరూ ఒకరి పెదవుల తో మరొకరి పెదవులు కలుపుతూ ముద్దు పెట్టు కుంటున్నారు. అప్పటికి సుజాత సీట్లోంచి లేచి నిలబడి, డ్రైవరు సీటు వెనుక ఉండే ఇనుప అడ్డ చువ్వలనానుకొని ఉంది. కళ్ళు మూసుకొని తన్మయత్వంతో ఒకరి అధరామృతాన్ని మరొ కరు జుర్రుకొంటున్నారు.

అసలు వాళ్ళిద్దర్లో ఎవరు ముందు చొరవ తీసుకొన్నారో చెప్పడం కష్టం. తనకి దొరికిన కొద్దిపాటి అభినందనకు కృతజ్ఞత చెప్పుకొం టుందా? తనని అభిమానించే మనిషి కళ్ళలో నలకపడటం కూడా భరించలేని ప్రేమ అనా లా? అది ప్రేమేనా? అందులో కామం ఉందా? ఏమీ తెలియకముందే...

ముందుగా ఆ దృశ్యాన్ని చూసింది సుజాత వాళ్ళ పక్కింటి పిన్నిగారు. అప్పుడే పక్కనున్న కిరాణాషాపు కెళ్ళొస్తున్న ఆమె కళ్ళల్లో పడ్డారు ఇద్దరూ. ఇంకేముంది? కొద్దిసేపట్లో అక్కడొక పెద్ద పంచాయితీ నడిచింది. ఒకరిద్దరు శంక రాన్ని ఒకటి రెండు దెబ్బలు కూడా వేసారు. పోలీసు రిపోర్టు ఇద్దామంటున్నారు ఇంకొం దరు. అంతా గోల... హడావుడి...

పాపం! సుజాత ఇదంతా అర్థంకాని అయో మయంలో ఉంది. తను చేసిందితప్పా? కాదా? అని కూడా తెలియనితనంలో ఉంది.

తనని ఆదరించే, తను అభిమానించే శంక రాన్ని వాళ్ళేం చేస్తారు? చంపేస్తారా? కంట్లో నలకపడితేనే సహించలేకపోయింది. అంత మంది అతన్నేం చేస్తారు?... అనుకుంటూ కల వరపడిపోతోంది ఇంకా.

> పక్షులలో గుడ్లగూబలు మాత్రమే
> నీలపు రంగుని చూడగలవు.

రోడ్డు మీద జరిగిందంతా మరునాడు పేప ర్లో వచ్చింది పేర్ల వివరాలేమీ లేకుండా "ఆటో డ్రైవర్ని బహిరంగంగా ముద్దుపెట్టుకున్న పద మూడేళ్ళ బాలిక!" అని.

పూర్వాపరాల్తో పేపర్ల వాళ్ళకు పనిలేదు గదా!

*　　*　　*

ఇదీ నా మిత్రుడు రాసి పంపిన కథ. ఓ వారం రోజుల క్రితం పేపర్లో నేను చదివి అబ్బు రపడ్డ సంఘటనను నేపథ్యంగా తీసుకుని అతన ల్లిన కథ.

ఈ పాటి కథనసామర్థ్యాన్ని నా మిత్రుడు ఎప్పుడు సాధించాడా అని ఆశ్చర్యం వేసినా, కథనమూ చదివాక అందులో నాకు బాగా నచ్చిన విషయం వేరే ఉంది.

కారణాన్ని టీవీ మీదకో, ఇప్పుడొస్తున్న సిని మాల మీదకో తోసేసి, వాటిని కాస్సేపు తిట్టు కుని మర్చిపోయి వదిలెయ్యకుండా అదంత తేలికగా తీసి పారెయ్యదగ్గ విషయం కాదురా బాబూ అని కాస్త సీరియస్‌గా ఆలోచించి తన కు తోచిన రీజనింగ్‌ని ఇవ్వడానికి అతను చేసిన ప్రయత్నమే అందులో నాకు బాగా నచ్చిన విష యం.

చదివిన అందరికీ ఆ రీజనింగ్ నచ్చొచ్చు, నచ్చకపోవచ్చు.

కానీ ఒక్కటి మాత్రం ఒప్పుకోకతప్పదు.

అది - ఇట్లాంటి మన ఇప్పటి జీవితపు సమస్యలన్నిటికీ కారణం టీవీలూ, సినిమాలూ మాత్రమే కాదు. వాటిని దాటుకొని కాస్త ఆవల కెళ్ళి చూడగలిగితే ఇంకొకటి కనిపిస్తుంది.

అది - తల్లిదండ్రులుగా మనలోకి మనం ఒక్కసారి తొంగి చూసుకోవడానికి. ●